రైతు ఉద్యమంలో మూతన నాయకత్వాన్ని ప్రోత్సహించి, యువతరాన్ని సమీకరించాలని ఆయన అన్నారు

రైతు సంఘ ఉద్యమం తగినంత విస్తృతంగాకుండా ప్రతిబంధకంగా వున్న కొన్ని పాత ఆలోచనలను వదులుకోవడం అత్యవసరమని ఆయన ఎడేడవ విజ్ఞప్తి చేశారు.

త్వరలో గ్రామీణ ఉక్కు ఫ్యాక్టరీ

సముదాయం

మహబూబ్‌నగర్ జిల్లా నడిగామలో

హైదరాబాదు, ఏప్రిల్ 6

మహబూబ్‌నగర్ జిల్లా నడిగామలో సుమారు 200 ఎకరాల స్థలంలో రు 3.5 కోట్లు పెట్టుబడితో గ్రామీణ ఉక్కు ఫ్యాక్టరీ సముదాయం నెలకొల్పేందుకు ఒక ప్రతిపాదన చేయబడింది.

రూరల్ సీరీకాంప్లెక్సు అసోసియేషన్ యీ ఫాక్టరీసముదాయాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ సముదాయంలో నాలుగు మధ్యరకం 100 చిన్నతరహా యూనిట్లు నెలకొల్పబడతాయి.

1974 జనవరిలో యీ ప్రాజెక్టు పనికం ప్రారంభించబడినదనీ, తేదీలు మూడునెలల్లో ప్రాజెక్టు పనికాన్ని పూర్తిచేయగలగడం పరిశోధనాత్మకమైన విషయమనీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కాశింఅలీఖాన్ ఎం, ఏ తెలిపారు.

దేవి స్టీల్ ప్లాంట్సు ఉక్కు ఉత్పత్తి చేసేందుకు నెలకొల్పడం యీ పథకంలోని ప్రత్యేకత అని అన్నారు. ఈ ఫ్యాక్టరీలో రీరోలింగ్ మిల్స్‌ఏర్పాటు చేయబడతాయనీ, అని డైరెక్టరింగ్ యూనిట్లకు పని కల్పిస్తాయని చెప్పారు.

ఈ ఫ్యాక్టరీ సముదాయం రెండవదశ కార్యక్రమంలో మరింత అధునాతనపద్ధతులలో ఉత్పత్తి చేయబడుతుంది.

ఈ పారిశ్రామిక సముదాయం తొలిదశ నిర్మాణంలో 7000 మందికి రెండవ దశ నిర్మాణంలో 8000 మందికి ఉపాధికల్పించ బడుతుంది. ఈ ఫ్యాక్టరీవల్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ శ్రేణులకు సుమారు రు 2 కోట్లు పాలీనా ఆదాయం లభిస్తుంది.

కాకినాడ రేవు అభివృద్ధికి అవకాశాలు

కాకినాడ ఏప్రిల్ 7

కాకినాడ రేవును అభివృద్ధి చేసేందుకు అవకాశాలు బాగా వున్నాయని గత నెల 29 న యిక్కడి జరిగిన పత్రికా విలేకరుల గోష్ఠిలో చైర్ అడ్మిరల్ శ్రీ కె. ఎల్. కులకర్ణి అన్నారు.

త్వరలో జరుగనున్న ఎరువుల కర్మాగార నిర్మాణంద్వారా కాకినాడ పోర్టుకు అభివృద్ధి పరచవలసి వుంటున్నదని పోర్టులో వున్న వసతులకు తగ్గించుటకు కూడా యిది అవసరమన్నారు.

ఎలాగో రు 100 [illegible] నిర్మాణం జరుగుతుందని రోయిలర్ యూనియన్ నుండి సేకరించే ఓడల మరమ్మతు కిది అవసరమనీ ఇది 1978 నాటికి మొత్తం ప్రాజెక్టు పూర్తి అవుతుందని చెప్పారు.

ఎలాంటివేలు పోయిలు [illegible] యిస్తున్నట్లు వస్తున్న వార్తలలో వాస్తవం లేదన్నారు.

ఆర్థిక సాయంపై చర్చలకు అమెరికా భారత్ అంగీకారం

వాషింగ్టన్, ఏప్రిల్ 6

భారతదేశానికి అమెరికా ఆర్థిక సహాయాన్ని పునరుద్ధరించే విషయంపై చర్చలకు భారతదేశంతో ఒప్పందం జరిపిందని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి జాన్ కింగ్ నేడిక్కడ తెలియజేశారు.

1971 బారత్ పాక్ యుద్ధం సందర్భంగా భారత దేశానికి అమెరికా సహాయాన్ని రద్దు చేసింది.

ఆర్థిక సహాయంపై చర్చలు భారత దేశం తన ఆవశ్యకతను ఇటీవల అమెరికాకు తెలిపిందని అన్నారు. అసంతృప్తి కలిగించే అమెరికా తన ఎయిడ్‌ను భారత దేశానికి తెలిపిందని అన్నారు.

కోటా పద్ధతిపై ఫర్నేస్ ఆయిల్ పంపిణీకి నిర్ణయం

[illegible] ఏప్రిల్ 6

[illegible] ఫర్నేస్ ఆయిల్ కొరత తీవ్రంగా వున్నందువల్ల ప్రభుత్వం యీ చర్యకు పూనుకుంది.

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యం క్రింద పన్నుల పెంపుకు పర్యేక్షణ ఆయిల్ సంస్థలకు [illegible] మధ్య [illegible] ఏర్పడ్డాయి.

కోధుమ టోకు వ్యాపారానికి స్వస్తి

విద్యార్థి, యువజన సమాఖ్యల విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

గోధుమ టోకు వ్యాపారానికి ప్రభుత్వం స్వస్తి చెప్పనందుకు అఖిలభారత యువజన విద్యార్థి సమాఖ్యలు ఒక ప్రకటనలో విమర్శించాయి.

ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ద్వంద్వవైఖరి అవలంబించిన యూత్ కాంగ్రెసు అభినందించాయి. మొత్తం ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని రాష్ట్రీకరించుకోవాలని ఆందోళనలు దేశవ్యాప్తంగా యూత్ కాంగ్రెసుతోపాటు నిర్వహించడానికి విద్యార్థి యువజన సమాఖ్యలు నిర్ణయించాయి.

ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన

సిండికేట్ కార్యవర్గ నిర్ణయం

న్యూఢిల్లీ ఏప్రిల్ 6

అధికార పార్టీతో ఎల్లాంటిబాత్తు పెట్టుకోకుండా అర్థిక విధానాలు ఇతర విధానాలకు వ్యతిరేకంగా అహింసాయుత ఆందోళన జరపాలని సిండికేట్ కార్యవర్గం నిర్ణయించింది.

ఈ తీర్మానాన్ని శ్రీ కామరాజ్ మినహా మిగతా అందరు అమోదించారని శ్రీ కామరాజ్ మాత్రం తన రాష్ట్ర శాఖతో ఈ విషయమై చర్చించాలని తెలిపారని పార్టీ అధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా నేడు పత్రికలవారితో అన్నారు.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెసుతో పొత్తు పెట్టుకోవడానికి తమిళనాడు శాఖకు కార్యవర్గం అనుమతి ఇచ్చినప్పటికీ, అయితే ఇప్పుడు ఆ పనంతా రద్దుచేయడం జరిగిందని ఆయన తెలిపారు.

రాష్ట్రశాఖతో చర్చించుటకు శ్రీ కామరాజ్‌కు వ్యవధి ఇచ్చినప్పటికీ ఆయన కార్యవర్గ నిర్ణయానికి కట్టుబడి వుండాల్సిందే నని అన్నారు.

తమిళనాడులో కాంగ్రెసుతో ఏర్పడిన అవగాహన ఆశించిన ఫలితాలను ఇవ్వక పోగా ఉత్తరప్రదేశ్ తదితర చోట్ల అప్రతిష్ఠకు పడిందని ఆయన అన్నారు.

కనుక అధికారపార్టీ ఎడ అనుసరించిన ఒకే విధమైన విధానాన్ని కార్యవర్గం అనుసరించవలసి వచ్చిందని అన్నారు.

సిండికేటును రద్దుచేసి కొత్త ప్రతిపక్ష పార్టీని ఏర్పాటుచేసే అవకాశంలేదని ఆయన మరొక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

తెనాలి తాలూకా వ్యవసాయ కార్మిక సదస్సు

తెనాలి ఏప్రిల్ 7

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సదస్సు రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ కొండ్రు సుబ్బారావుఅధ్యక్షతన యిటీవల జరిగింది.

వ్యవసాయ కార్మికోద్యమం గురించి తాలూకా కమూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఈపర సాంబశివరావు మాట్లాడుతూ అవసరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ భాగిందాస్ అధ్యక్షులుగా శ్రీ కట్టుబర్లి నారాయణ ఉపాధ్యక్షులుగా శ్రీ వేము రామమూర్తయ్య కార్యదర్శిగా, శ్రీ భవనాని కృష్ణాసంగం సహాయ కార్యదర్శిగా మరో 12 మంది కార్యవర్గసభ్యులుగా ఎన్నికయ్యారు.

ఈ సమావేశానికి 30 గ్రామాలనుండి 150 మంది కార్యకర్తలు హాజరయ్యారు.

రాష్ట్రానికి రు. 200 కోట్లు

శ్రీ పాపిరెడ్డి విజ్ఞప్తి

మద్రాసు, ఏప్రిల్ 6

ఆంధ్ర ప్రదేశ్‌లో అభివృద్ధికార్యక్రమాలు అతుగరంలో హామీయిచ్చిన విధంగా రు 200 కోట్లు కేటాయించాలని పార్లమెంటుసభ్యులు శ్రీ పి పాపిరెడ్డి కేంద్రానికి నేడు విజ్ఞప్తి చేశారు.

సభ్యుల్ర నిరసనతో సర్వాబుజాలవారు వాయకులతో తర్కం నందిచ్చంగా, హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయ స్థాపనకు రు. 100 కోట్లతోపాటు మరో రు 200 కోట్లు రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేయగల దన్న భావనను ప్రజలలో కల్పించడం జరిగిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

లిప్ పింగ్ పాంగ్

టోక్యో, ఏప్రిల్ 7

యోకిహామా (జపాన్)లో ప్రస్తుతం జరుగుతున్న రెండవ ఆసియా చాంపియన్‌షిప్ పోటీలకు హాజరయేముందు చైనా జట్టు పెకింగ్‌లో సమావేశమై నాటి దక్షిణమంత్రి శ్రీ లిన్‌పియావోను, పురాతన తత్వశాస్త్రవేత్త కన్‌ఫ్యూషియస్‌నూ విమర్శించింది.

ఛాంపియన్‌షిప్ గెలుచుకునే నెర్పరితనం పైనే లిన్ ఎప్పుడూ చెప్పేవాడు ఇది పెద కరుగు అని బృందనాయకుడు సూజన్ చెంగ్ అన్నారు. ముందు స్నేహం తర్వాత పోటీ అనే విధానాన్ని మేము అనుసరిస్తాం. లిన్ పియావో పిల్లవ్రతిభూత రివిజనిస్టు వంటాడు ఇది పెద్ద భావుదెబ్బ అని ఆయన విమర్శించాడు.

ఏమైనా పోటీలు మొదటి నాలుగు రోజుల్లో చైనా పురుషుల టీం జట్టు ఒక్క పారి గూడా ఓడిపోలేదు.

మలేషియా, [illegible], ఆస్ట్రేలియా, హాంగ్‌కాంగ్, సింగపూర్, జపాన్ లతో జరిగిన ఈ పోటీలో చైనా ఈ రోజు ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. జపాన్‌కు రెండవ స్థానం వచ్చింది.

గున్న ఏనుగుచే ఆటలపోటీ ప్రారంభం

తంగనచెర్రి ఏప్రిల్ 7

పన్నెండు సంవత్సరాలలోపు బాలల మధ్య ఫుట్‌బాల్ పోటీలను యీ రోజు ఉదయం యిక్కడి ఒక గున్న ఏనుగు ప్రారంభించింది.

అందరిని ఆలరించగలిగిన యీ వేలయుక్షను ఆరేగింపుగా స్టేడియంవద్దకు తీసుకువచ్చారు. వేలాది మంది ప్రజలు సమక్షంలో యీ గున్న ఏనుగు ఫుట్‌బాల్‌ను గాలికి ఎగురవేసి గోడువద్దకు బంతిని తన్నడంద్వారా శంకరరావు మెమోరియల్ ట్రాఫీ పోటీలను ప్రారంభించింది.

రు. 100 కు ఫిజ్

న్యూఢిల్లీ ఏప్రిల్ 7

కనీసం రు 100 కే వచ్చే రిఫ్రిజరేటర్‌ను తమిళనాడు ఇంజినీర్ శ్రీ రాము రూపొందించారని జాతీయ పరిశోధన అభివృద్ధి సంస్థ నేడు తెలిపింది.

ఇప్పటి ఇటుకలతో చేసే ఈ ఫ్రిజ్‌లో పాడుగుగుడు ఎక్కువ రోజులు తాజాగా ఉంచాయి. సారంగలు రెండు వారాలవరకూ తాజా తనాన్ని కోల్పోవు.

ఆసియాలో తిష్టకు సామ్రాజ్యవాదులకుట్ర

సోవియట్ యూనియన్ విమర్శ

మాస్కో, ఏప్రిల్ 7

ఆసియా ఖండంలో దెబ్బలాటలు పెంచి శక్తిగా తిష్ట వేసేందుకు సామ్రాజ్యవాదులు అన్నివిధాల సాధనాలనూ వాడుతున్నారని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నేడు విమర్శించింది.

హిందూమహాసముద్రాన్ని శాంతి మండలంగా చేయకుండా అడ్డుకొన్నట్లేదుకు డిగోగార్షియాలో సైనిక స్థావరం ఏర్పరచడం ఇట్టే వారి ఉద్దేశం తెలుస్తోంది అని పత్రిక రాసినట్లు టాస్ తెలిపింది.

ఏప్రిల్ 5 నుండి ప్రసరింపజేస్తూ పాటించబడుతున్న "ఆసియా వారం" సందర్భంగా ఈ వాక్యానం ప్రచురించారు ఈ వారం పాటించడానికి ప్రసంగాంతి సంఘం పిలుపిచ్చిన విషయం పాఠకులకు విదితమే.

విముక్తాంచల ప్రజల చారిత్రాత్మక విజయం లావోస్ ఒప్పందం, బంగ్లాదేశ్ అవిర్భావం సీటో పెండోలు ఇండోనేషియా వడడం మొదలైన అనేక సంఘటనలు "సామ్రాజ్యవాదుల అభివృద్ధి నిరోధకులు పట్టుపు దెబ్బతీశాయి" అని ప్రావ్దా తెలిపింది.

గదాఫీ తొలగింపు?

కైరో, ఏప్రిల్ 6

రాజకీయ, పరిపాలనా సంబంధమైన బాధ్యతలనుండి విలియా విదేశాంగ కార్యాలయం తెలియచేసిందని వాషింగ్టన్ వార్తాసంస్థ తెలియజేసింది.

లిబియా రివల్యూషనరీ కమాండ్ కౌన్సిల్ గదాఫీ రాజకీయ, పరిపాలనా సంబంధమైన బాధ్యతలనుండి తొలగిస్తూ ఒక ప్రకటనను విడుదల చేసిందని ఈ వార్తాసంస్థ పేర్కొన్నది.

సిద్ధాంత, సాంస్కృతిక పరమైన కార్యకలాపాలకు గదాఫీ పూర్తి కాలాన్ని వెచ్చిస్తారని ప్రకటన తెలిపింది.

సిద్ధిపేటలో టీడీయూనియన్ కౌన్సిల్ ఏర్పాటు

సిద్ధిపేట ఏప్రిల్ 7

మెదక్ జిల్లా, సిద్ధిపేటలోని వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు గత నెల 29 న శ్రీ కె. లక్ష్మీనారాయణ (సెంట్రల్ బ్యాంకు) అధ్యక్షతన సమావేశమై ట్రేడ్ యూనియన్ కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు.

11 సంఘాలకు చెందిన 100 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీ వి ఎస్. రమణమూర్తి అధ్యక్షులుగా శ్రీవై. అంజయ్య, శ్రీమతి పేద్ది రాధాబాయి ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎం. వీరాబ్దీన్ ప్రధాన కార్యదర్శిగా శ్రీయుతులు శ్రీరాములు కిషోర్ కుమార్ సహాయ కార్యదర్శులుగా, శ్రీ కె. లక్ష్మీనారాయణ కోశాధికారిగా మరో 10 మంది వివిధ సంఘాల ప్రతినిధులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

కమ్యూనిస్టుపార్టీకి పెండికానుక

తిరువూరు, ఏప్రిల్ 7

ఆంజనేయులు

పి.ఎ.సి. నివేదిక
లోక్‌సభకు సమర్పణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

అమ్మకాలు కొనుగోళ్లను నిర్వహించే రైతు రేటింగ్‌ని కొందరు అవకాతవకలు చేసిన అక్రమాలు జరక్కుండా ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవడం కన్నా ప్రభుత్వం ప్రవర్తించడంవల్ల పార్టీ మెంబర్ ఎనిమిదో అకౌంట్స్ కమిటీ నివేదికను వ్యక్తం చేసింది.

ఎనిమిదో అకౌంట్స్ కమిటీ 93 వ నివేదిక మేము లోక్‌సభకు సమర్పించింది. ఇదివరకే గత నివేదికలో పి.ఎ.సి.యోను ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికీ దర్యాప్తు తీసుకోకపోవడంవల్ల నిధానాన్ని వ్యక్తం చేస్తుంది

అనేక అవకతవకలు అక్రమాలు శీర్షిక అంశాలను గురించి పి.ఎ.సి. అనేక ఘటనలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి వీటిపై దర్యాప్తు జరిపించవలసిందిగా కోరింది. కొనుగోళ్ళు అమ్మకాలకు సంబంధించిన రైతు రేటింగ్‌లో నియమ నిబంధనలు వీటిపై నిధానం జరుపుకుంటాని ప్రభుత్వం తెలిపింది ఈ విధాన గత జనవరినాటికి కూడా పూర్తిచేయబడలేదు అని నివేదికలో పేర్కొనబడింది

జ్యోతిర్మయిచోస్
ఆరోపణపై మంత్రి ఖండన

దేశంలో పత్రికలను నిర్మూలించే వుద్దేశ్యంతో కొందరు రేపిలో న్యూస్ ప్రింట్‌ను దిగుమతులు కావాలని కావాలని ఉద్యోగం చేయబడుతుందనే ఆరోపణను వాణిజ్య మంత్రి శ్రీ డి.పి. భట్టాచార్యా ఖండించారు

న్యూస్ ప్రింట్‌ను దిగుమతి చేయడంలో 5 విషయాలు మాత్రమే ఉద్యోగం జరిగిందని శ్రీ భట్టాచార్యా చెప్పారు. కస్టమ్స్ అధికారులు లేకుండా న్యూస్‌ప్రింట్ దించేయబడిన విధానం వల్ల శ్రీ జ్యోతిర్మయి బాసు అభ్యంతరం తెలిపారు.

కెనడాకు చెందిన సంస్థలో చేసుకున్న ఒప్పందాలమేరకు ఈ సంవత్సరం 73 వేల టన్నులు ఇక్కడకు రావలసి వుంటుందని తూండ, బంగ్లాదేశ్‌నుంచి 7 వేల టన్నులు, పోలియట్ తదితర సోవియట్ దేశాలనుండి 3 వేల టన్నులు రాగలదని శ్రీ భట్టాచార్యా తెలిపారు

విద్యుత్ కోతవలన
పరిశ్రమలకు రు. 5 కోట్లు నష్టం
తూర్పు గోదావరి జిల్లాలో

కాకినాడ ఏప్రిల్ 6

దాదాపు నెలరోజులు కిరంసుంకి విద్యుత్ సరఫరాలో కోత విధించడంవలన తూర్పు గోదావరిజిల్లాలో చిన్న పెద్ద పరిశ్రమలకు రు 5 కోట్లు నష్టం సంభవించినట్టు అంచనా వేయబడింది దాదాపు ప్రతి యూనిట్‌లోను 30 నుండి 40 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది

జిల్లాలో 13 పెద్ద మధ్య తరహా పరిశ్రమలు 300 లకు పరిశ్రమలలోపాటు వందల సంఖ్యలో చిన్న తరహా షాపులు విద్యుత్ కోతవలన నష్టపడ్డాయి

విద్యుత్ కోతవలన పరిశ్రమలేగాకుండా వ్యవసాయదారులు కూడా నష్టపోవడం జరిగింది

అధిక దిగుబడి వంగడాలువేసి సాగు చేస్తున్న పొలాలు విద్యుత్ కోతవలన నీటి ఎద్దడికి గురి అవుతున్నాయి

బీరు ఉత్పత్తికి లైసెన్సులు నిరాకరణ
కేంద్రంచే ఆదేశాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

బీరుఉత్పత్తి చేయడానికి లైసెన్సుల కొరకు పెట్టుకున్న దరఖాస్తులన్నింటినిరాకరించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది

బీరు పరిశ్రమను నమ్మకుంటి, 5 వత్రణాళికలో అవసరమైన ఉత్పత్తికి సంబంధించి ఇప్పటికే అడపదడపా లైసెన్సులు ఇవ్వబడినట్లు తెలియచేసింది

ఈ మేరకు రాష్ట్రాలకుకూడా కేంద్రం ఆదేశాలు పంపుతూ బీరుఉత్పత్తికి ఎక్స్టెన్షన్ లైసెన్సులు మంజూరు చేయవద్దని కోరింది

రాష్ట్రాల్లో ఎక్స్టెన్షన్ లైసెన్సులు ఇప్పటికే పొందివున్నవారికి, ఉత్పత్తి లైసెన్సులు కేంద్రం మంజూరు చేయడం జరగనని తెలిపింది.

పధాని భద్రతాచర్యల పత్రాలు
సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

ప్రస్తుతం విచారణలో వున్న ప్రత్యేక అనుమతి దరఖాస్తుపై తీర్పు వచ్చే వరకు ప్రధాని ఎర్రకోటకు సంబంధించిన రహస్య రక్షణ ఏర్పాట్ల సత్రాలను అలహాబాదు హైకోర్టు పరిశీలనకు అందచేయవలసరం లేదని నేడు సుప్రీం కోర్టు ఉత్తరువు చేసింది పై వుత్తరాన్ని అందచేయవలసిందిగా అలహాబాదు హైకోర్టులో దాఖలు చేసిన దరఖాస్తుపై యిచ్చిన ఉత్తరువుపై అప్పీలు సుప్రీంకోర్టు ముందుంది

రక్షణ ఏర్పాట్లు అంటే రహస్యంగా తీసుకునే తర్కలనీ ప్రధానమంత్రి రక్షణ ఏర్పాట్లకు సంబంధించిన పత్రాలను బహిర్గతం చేస్తే ఆ ఏర్పాటువల్ల అంత ప్రయోజనం వుండదనీ, పరిణామంగా ప్రధానమంత్రి వ్యక్తిగతంగా ప్రమాదానికి గురికావచ్చుననీ భారత అడిషనల్ సోలిసిటర్ జనరల్ శ్రీ ఎస్ ఎస్ నారిమన్ వాదించిన విమ్మట, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ.ఎన్. రే అధ్యక్షత క్రింద గల కాన్స్టిట్యూషన్ బెంచ్ పైన తెల్పినదేశం యావత్తుకానికి అంగీకరించింది

ప్రధాని రహస్య రక్షణ ఏర్పాట్లకు సంబంధించిన వుత్తరాన్ని మొత్తంగా అలహాబాదు హైకోర్టుకు అందచేయవలసిన అవసరం లేకుండా మినహాయింపు యివ్వవలసిందిగా, ప్రధాన న్యాయమూర్తి శ్రీ నారిమన్ సమాధాన పూరితంగా విజ్ఞప్తి చేశారు.

డిగోగార్షియా
స్థావరానికి ప్రతినిధుల సభ ఆమోదం

వాషింగ్టన్, ఏప్రిల్ 4

హిందూ మహాసముద్రంలో నౌకా స్థావరం నిర్మాణాన్ని వాయిదా వేయకూడదని ప్రతినిధుల సభ ధృవీకరించింది

బ్రిటిష్ దీవి డిగోగార్షియాలో ప్రాజెక్టు నిర్మాణానికి రక్షణశాఖ బడ్జెట్ నిధులు మంజూరు చేయడం వలనిందిగా కోరుతూ ప్రవేశపెట్టిన సవరణను ప్రతినిధులసభ ఓడించింది సవరణకు అనుకూలంగా 94 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 2౦5 ఓట్లు వచ్చాయి

నౌకా స్థావరం నిర్మాణానికి నిధులు మంజూరులో ఆలస్యం చెయ్యవలసిందిగా కోరుతూ సెనేట్ కమిటీ వోటు చేసింది డిగోగార్షియాలో నౌకా స్థావరం నిర్మాణానికి తుదిసారిగా అధికారం యివ్వడానికి ముందు పార్లమెంటు ఉభయ సభల మధ్య రాజీ కుదరవలసివుంది

మోసగించి పింఛను తీసుకున్న మహిళకు జైలుశిక్ష

మదురై, ఏప్రిల్ 5

ఒక మహిళ మంగళసూత్రాలను తీసివేసుకొని, తానే ఒక స్వతంత్ర పోరాట యోధుని భార్యనని నమ్మకం కలగచేసి ప్రభుత్వం వద్దనుండి పింఛను తీసుకున్నందుకు, స్థానిక మేజిస్ట్రేట్ ఆమెకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించారు

వెల్లాయిమ్మాళ్ అనే ఒక స్వాతంత్ర్య యోధుని భార్య మదురైలో తన బంధువుల వద్ద వుంటోంది ఆమె పింఛను యివ్వవలసిందిగా దరఖాస్తు పెట్టి, తర్వాత తిరుచిరాపల్లిలో వుంటోంది ఈ పరిస్థితిలో రెవెన్యూ అధికారులు దర్యాప్తుచేయగా ఆమె బంధువు రాజమ్మాళ్ తానే వెల్లాయిమ్మాళ్‌నని చెప్పి నమ్మకం కలుగ చేసింది

రాజమ్మాళ్ యింతవరకు మోసపూరితంగా రు 2300 లు పింఛను తీసుకుంది మేజిస్ట్రేటు ఆమెకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించారు

గోలాన్ హైట్స్‌లో ఇజ్రాయిల్ విమాన దాడులు

డమాస్కస్ ఏప్రిల్ 7

గోలాన్ హైట్స్‌లో నిన్న వరుసగా 26 వ రోజు జరిగిన పోరాటాల్లో ఇజ్రాయిల్ విమాన దాడులను నిర్వహించింది

ముందు వున్న సిరియా స్థావరాలపై ఉమ్మడి కాల్పులు జరపడంద్వారా ఇజ్రాయిల్ యీ పోరాటాన్ని ప్రారంభించింది

మధ్యాహ్నం రెండు ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు మౌంట్ హెర్మోన్‌వద్ద సిరియా స్థావరాలపై దాడులు చేశాయి అదే సమయంలో ఇజ్రాయిల్ ఫిరంగి దళాలు పోరాటాన్ని కొనసాగిస్తే కాల్పులు జరిపాయి మధ్యాహ్నంకూడా పోరాటం కొనసాగింది

మౌంట్ హెర్మోన్‌పై కాల్పుల విరమణ రేఖను దాటేందుకు సిరియాసైన్యం ప్రయత్నించినందువల్లనే విమానదాడులను నిర్వహించామని టెల్ అవీవ్ ఇజ్రాయిల్ సైనిక ప్రతినిధి ప్రకటించాడు

సిరియా పథకం

గోలాన్ హైట్స్ రంగంలో సైన్యాల ఉపసంహరణను సంబంధించి సిరియా ప్రభుత్వం సవివరమైన నిర్దిష్ట పథకాన్ని రూపొందించిందని అమెరికా విదేశాల వార్త సంస్థ యస్.ఎల్.ఆర్ అన్నారు అల్-అరబియత్ నిన్న తెలిపింది

ఐరాస దళాల ప్రకటన

గోలాన్ హైట్స్‌రంగంలో ఇజ్రాయిల్‌సే నిన్న మొదట కాల్పులు ప్రారంభించిందని ఐక్యరాజ్యసమితి కాల్పుల పర్యవేక్షకదళాలు తెలిపాయి

సిరియా అగ్రదళాలు ముందుకు వస్తున్నాయని తెలియచేసేముందే ఇజ్రాయిల్ మూడు విమానదాడులు జరిపినట్లు పర్యవేక్షక దళాలు పేర్కొన్నాయి.

రాజీనామా వార్తపై శ్రీ గోఖలే ఖండన

న్యూఢిల్లీ ఏప్రిల్ 9

పుదుచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నరుగా నేడు 5 కొట్లు కేటాయించే రాష్ట్రపతి ఉత్తర్వు సమస్యపై రాజీనామా చేస్తానని చెప్పినట్లు వచ్చిన వార్తలను న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే నేడు ఖండించారు.

అసలు రాజీనామా సమస్యే తలెత్తలేదని ఆయన ప్రకటించారు.

ఈసమస్యపై రాజీనామాను చేయగలమని శ్రీ గోఖలే, న్యాయశాఖ సహాయమంత్రి శ్రీ పితాంబర్‌సింగ్‌చౌదరిలు తెలిపారని, దీనిని ప్రధాన మంత్రి తిరస్కరించారని ఒక వార్త సంస్థ తెలిపింది.

సిక్కిం కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక

గ్యాంగ్‌టక్, ఏప్రిల్ 6

భారత సిక్కింల మధ్య సంబంధాలను పటిష్టపరచేందుకు కృషిచేయగలనని సిక్కిం కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసింది

అధికారంలోకి వస్తే సిక్కిం అభివృద్ధికి భారత ప్రభుత్వంవాగ్దానంచేసిన సహాయాన్ని పూర్తిగా వినియోగించడం జరుగుతుందని పేర్కొంది

భారత్‌నుంచి ఇంకా ఆర్థిక సహాయం పొందే విషయాన్ని పరిశీలించగలనని పేర్కొంది

పూర్తి ప్రతిపత్తిగల ప్రజాతంత్ర పరిపాలనను నెలకొల్పుతామని, పరిపాలనను వికేంద్రీకరణ చేస్తామని వాగ్దానం చేసింది

సైన్యేతర ఎస్టేట్‌లను తక్షణమే రద్దు చేయగలమని ప్రకటించింది

అత్యవసర వస్తువుల ధరల తగ్గింపుకు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పాటుపడగలమని పేర్కొంది

సార్వత్రిక సమ్మెకు రైల్వే ఉద్యోగుల కృత నిశ్చయం
రాయ్‌చౌదరి ప్రకటన

విశాఖపట్నం, ఏప్రిల్ 7

ప్రభుత్వం నిర్బంధ విధానాలు చేపట్టినా రైల్వే ఉద్యోగులు సార్వత్రిక సమ్మెను చేస్తారని అగ్నేయ రైల్వేమెన్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్ సి. రాయ్‌చౌదరి ప్రకటించారు

రైల్వే కార్మికుల సమస్యలకు దర్పం ద్వారా పరిష్కారాన్ని కుదుర్చుకునే బదులు దానిని ఆణిచివేసే పథకాలను తయారు చేయడంలో ప్రభుత్వం మునిగిపోయివున్నదని ఇటీవల దోరణులు రుజువు చేస్తున్నాయని ఆయన అన్నారు

ప్రభుత్వం ఎన్ని నిర్బంధ చర్యలు చేపట్టినా వాటిని నిక్కచింని రైల్వే ఉద్యోగులు సార్వత్రిక సమ్మె చేస్తారని శ్రీ చౌదరి హెచ్చరించారు

అప్పుడేఅగ్నేయ రైల్వే జనరల్ మేనేజర్ రైల్వేఉద్యోగులపైనైన్యాయపరుచుకు సరుతుందని బెదిరించాడు తిండి కావాలనే ఉద్యోగులను ప్రభుత్వంతుపాకులతో బెదిరిస్తున్నది

చర్చలు ప్రారంభించడంలో ప్రభుత్వం విఫలమయితే సమ్మె అనివార్య మవుతుందని శ్రీ రాయ్‌చౌదరి అన్నారు

ఒరిస్సాలో రు. 1.25 కోట్ల ధాన్యం దుర్వినియోగం

భువనేశ్వర్, ఏప్రిల్ 6

ఒరిస్సాలో 1972 వ సంవత్సరంలో ముగిసిన మూడు ఖరీఫ్ సీజన్‌లలో ప్రభుత్వ రాష్ట్ర ఆహార సంస్థ ఏజెంట్లుగా 1.25 కోట్ల విలువగలిగిన ధాన్యాన్ని దుర్వినియోగం జరిగినట్లు నేడిక్కడ అధికారయంత్రంగా తెలియజేయబడింది

ప్రభుత్వ ఏజెంట్లుగా నియమించబడిన 46 మంది మిల్లర్లు 6 గురు కొనుగోలు ఏజెంట్లు నలుగురు హోల్‌సేల్ ఏజెంట్లు కలిసి ఈ మూడు సీజన్‌లలో 6078.6 టన్నుల బియ్యాన్ని 8102 టన్నుల వరి ధాన్యాన్ని దుర్వినియోగ పరచినట్లు తెలుస్తున్నది

నిల్వలను ప్రభుత్వం ఇటీవల తనిఖీచేసిన సందర్భంగా ఈ అంశాలకోసం ఇయత పడింది ప్రభుత్వ భాగాల్లోంచి ఎల్లిపోకుండా చేసిన ధాన్యపు నిల్వలను ప్రస్తుతం తనిఖీ చేస్తున్నట్లు కూడా తెలియ వచ్చింది.

ఈ సందర్భంగా కొందరిపై క్రిమినల్ కేసులు పెట్టబడ్డాయి కొందరి మీద భారత ఆహార సంస్థ అర్బిట్రేషన్ పిటిషన్‌లు పెట్టింది ఒక కేసులో దుర్వినియోగం చేయబడిన మొత్తాన్ని పినాల్టీతో సహా వసూలు చేయడం జరిగింది

జనసంఘం నాయకత్వంపై విమర్శ
ప్రతినిధుల సమావేశంలో

ఉజ్జయిని, ఏప్రిల్ 6

ఉత్తరప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికలలో జనసంఘం ఓటమికి ప్రధాన కారణాలు తప్పుడు ఎన్నికల విధానాలు నిర్మాణ బలహీనతలుఅని నేడిక్కడ జనసంఘం జనరల్ కౌన్సిల్ ప్రతినిధుల సమావేశంలో పలువురు వక్తలు విమర్శించారు.

ఉత్తర ప్రదేశ్ ఎన్నికలపై ప్రత్యేక తర్క జరిగింది.

ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేయడం అవివేకమని కొందరు వక్తలు విమర్శించారు.

ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ప్రతినిధులు ఎక్కువగా తర్కలో పాల్గొన్నారు

కాంగ్రెసుపార్టీ ఎన్నికలలో గెలవడానికి అన్ని విధాలైన అక్రమాలకు దిగజారిందని ఓడిపోయిన జనసంఘం అభ్యర్థులుఅన్నారు

హరిజనులు ముస్లిలతో పార్టీకి సజీవ సంబంధాలు లేవని కొందరు ప్రతినిధులు తెలిపారు

ఎన్నికల వ్యూహం, విధానాలతో పునరాలోచన జరగాలనే జాతీయతో నాయకత్వం ఏకీభవించలేదు.

1971 నాటి మహేశ్వర్ జాతీయ పునరుద్ధరించే పనిమీద ఉండకూడదని కొందరు చెప్పారు

బిజెడి అకాలీపార్టీ, రిపబ్లికన్‌పార్టీ (శోషిత్ సమాజ్ గ్రూపు)లను కాకపోయినా గలిగిన పార్టీలుగా పరిగణించి భవిష్యత్తులో ఎన్నికల పొత్తు పెట్టుకోవాలని ఎన్నికల విధానంలో పునరాలోచన కావాలనే వారు వాదించారు వారు స్వతంత్రపార్టీ, సిండికేట్‌లను ప్రస్తావించలేదు

ఎన్నికల కమిషన్‌ను కూడా కొందరు నిశితంగా విమర్శించారు. ఎన్నికల సంస్కరణలు జరగాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో కమిషన్ ఎదుట పెద్ద ప్రదర్శనను నిర్వహించాలని వారు కోరారు.

రాజకీయ తీర్మానం

జనసంఘం జనరల్ కౌన్సిల్ నేడు రాజకీయ తీర్మానాన్ని ఆమోదించింది

ఉత్తరప్రదేశ్ ఎన్నికలు, గుజరాత్ పరిణామాలు వ్యవస్థీకరణ ఆదేశ కార్యాచరణకు పిలుపివ్వాలని తీవ్రవాదులు పెట్టిన పరిణామాలు వీగిపోయాయి

కాంగ్రెసు నిరంకుశత్వానికి వ్యక్తి చెప్పేంతవరకే కాంతియుత పద్ధతులను వినియోగించాలన్న విధానాన్ని అనేకమంది వ్యక్తులు అవహేళన చేశారు

గుజరాత్ పద్ధతి దేశంలోని యితర ప్రాంతాలకు వ్యాపింపచేయవచ్చునని శ్రీ భాయ్ మహావీర్ అన్నారు

ఉత్తరప్రదేశ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రు 60 కోట్లు ఖర్చు పెట్టిందని శ్రీ ప్రకాష్‌వీరశాస్త్రి ఆరోపించాడు

హిందూమహాసముద్రం

హిందూ మహాసముద్రంలో తీవ్ర పరిణామాలతోకూడిన మార్పులు జరగనప్పుడు ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి అధునిక నౌకాబలాన్ని నిర్మించాలని జనసంఘం కార్యవర్గం ఒక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది

హిందూ మహాసముద్రంలో అమెరికా, సోవియట్‌లు నౌకా బలగాలను ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ఆ తీర్మానం చెప్పింది

కార్మికులపై బాష్పవాయు ప్రయోగం

న్యూఢిల్లీ ఏప్రిల్ 6

ఒక్కాం పారిశ్రామిక వాటిక చెందచేరిన 3 వేల మంది కార్మికులు హింసాయుత చర్యలకు పాల్పడ్డారనే నెపంతో పోలీసులు నేడు బాష్పవాయువును ప్రయోగించారు

ఒక పోలీసు వ్యాన్‌ను పాక్షికంగా వారు తగలబెట్టారని పోలీసు అధికారులు తెల్పారు

ప్రభుత్వ యంత్రాంగంలో
సి. ఐ. ఏ. ఏజెంట్లు
కావలి సభలో
శ్రీ రఘునాథరెడ్డి విమర్శ

కావలి ఏప్రిల్ 7

ఆనందమార్గ్ సి ఐ ఏ ఏజెంట్లనీ యీ సంస్థ ఏజెంట్లు ప్రభుత్వ యంత్రాంగంలో కూడా ప్రవేశించి వున్నారని చాపకాండను రెచ్చగొట్టడమే యీ సంస్థ ఎమర్జెన్సీకు కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ కె వి రఘునాథరెడ్డి విమర్శించారు

కావలిలో జరిగిన కార్మిక సభలో మాట్లాడుతూ శ్రీ రెడ్డి కార్మిక వర్గ ఐక్యతవల కార్మిక సాధ్యమవుతుందని, కార్మికవర్గం విద్యావంతులను యువకులను, వ్యవసాయ కార్మికులను పేద రైతాంగాన్ని కలుపుకొని పోరాటం చేయాలన్నారు

కాంగ్రెసులో రోషిష్టు భావాలున్నవారు సంఘటిత రూపంలో లేనందున జనసంఘ్ లాంటి మతవాద పార్టీలు ఆర్ ఎస్ ఎస్ లాంటి ఆర్థపానిను సంస్థలు యితర అభివృద్ధి విరోధక శక్తులతోచేతులుకలిపిహింసాకాండను ప్రోత్సహిస్తున్నాయని ఆయన విమర్శించారు

కార్మికవర్గం ఆర్థిక పోరాటంతోపాటు సోషలిస్టు సమాజ నిర్మాణానికి దోహదం చేసే రాజకీయ పోరాటంకూడా చేయాలన్నారు

ముందుగా రిక్షా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ నుద్దారావు స్వాగతం చెప్పారు శ్రీయుతులు ఎల్ వి కృష్ణారావు నాగేశం ప్రసంగించారు

తర్వాత మంత్రి రెండు గిరిజన కాలనీలను గిరిజన బాలుర హాస్టలును సందర్శించారు

నాటోకూటమిదేశాల నాయకులతో నిక్సన్ చర్చలు

పారిస్, ఏప్రిల్ 7

అమెరికా అధ్యక్షులు రిచర్డ్ నిక్సన్ నిన్న నాటోకూటమి యూరప్ దేశాల నాయకులను కలుసుకుని నాటోకూటమి దేశాల మధ్య మరింత సన్నిహిత సహకారం, సంప్రదింపులు వుండాలని సూచించారు.

దేశ నాటోకూటమి దేశాల అధినేతలతో నిక్సన్ విడివిడిగా చర్చించారు.

నిన్న జర్మనీ చాన్సలర్ విల్లీబ్రాండ్ ప్రెసిడెంట్ ప్రధాని నిక్సన్‌తో ఎక్కువసేపు చర్చలు జరిగాయి

జపాన్ ప్రధాన మంత్రి తనాకాతో కూడ యీరోజు ఉదయం చర్చించాలని నిక్సన్ భావిస్తున్నారు.

ఇటీవల తనిఖీయిన ఫ్రాన్స్ అధ్యక్షులు జార్జిపాంపిడో అంత్యక్రియల్లో పాల్గొనేందుకు యీ నాయకులందరూ ఇక్కడకు రావడంతో పారిస్ రాజధాని కార్యకలాపాలకు గత రెండు రోజులుగా కేంద్రమయిపోయింది.

విద్యావిధానంలో మార్పులు
శ్రీ సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

కలకత్తా (జాతీయ) ఏప్రిల్ 6

దేశంలో విద్యార్థులు పెంచితే సమంగా విద్యావిధానాన్ని అమలుపరచే వ్యవస్థ పాలనం, పారిశ్రామికరంగ అవసరాలకు అనుగుణంగా మార్పుచేయాలని కేంద్ర పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడిక్కడ అన్నారు

ఉద్యోగ అవకాశాలు పరిమితంగా వుండే గుమాస్తాలను తయారుచేయటానికి బదులుగా పారిశ్రామిక సంస్కృతిని అభివృద్ధిపరచాలని ఆయనన్నారు

"పారిశ్రామికాభివృద్ధికి మానవ వనరుల అభివృద్ధి అనే అంశంపై ఇక్కడ జరిగిన ఒక సదస్సులో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు

పేరు మార్పు

యం మారయ్య కుమారుడు యం నరసయ్య, అయిన నేను, వయస్సు 21 సం॥లు, బి కాం అభిరి సంవత్సరం నర్సార్ వచేర్ కాలేజి నికిరిద్రాబాదులో చదువుకున్నాను ఇంటి అడ్రసు యస్ డబ్ల్యు కాలేజి బాలురహాస్టలు, కాచిగూడ రూము నెం 43 కాచిగూడ పోలీసు స్టేషన్ హైదరాబాదు కాలకా మరియు జిల్లావిజయనీ పత్రికలో పేరు యం ఆనందకుమార్‌గా మార్పు కొంటున్నానని ఇందుమూలంగా తెలియజేస్తున్నాను

ప్రకటన

ఈ క్రింద ప్రచురింపబడిన నోటీసుపై ఎటువంటి అభ్యంతరములుయిన ఉన్నచో ఈ నోటీసు ప్రచురింపబడిన తేదీ నుండి ఒక నెలరోజుల ఈ క్రింద పేర్కొనబడిన అధికారికి తెలియపరచవలెను

"స్పెషల్ మారేజ్ యాక్టు 1954 సెంట్రల్‌యాక్టు XLIII ఆఫ్ 1954)లోని సెక్షన్ 16 క్రింద వివాహ రిజిస్ట్రేషన్‌కై దరఖాస్తు మామోళ్లు అనగా నెమ్మల్లి గ్రామ కాపురస్థులైన నిన్నమనేని వెంకట రామకృష్ణారావు మరియు నిన్నమనేని నిర్మలల యొక్క వివాహము ది 8-2 85న విజయవాడ కైప్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో జరిగినది. పై తేదీ నుండి మేమిద్దరమూ భార్యాభర్తలుగా కలిసి ఉన్నాము మేము ఉభయులము గుంటూరు వివాహ అధికారి జ్యూరిస్ డిక్షన్‌లో 30 రోజులకు తక్కువకాకుండా నివసించి యున్నాము పై వివరములు యథార్థము అని ప్రకటిస్తున్నాము

భర్త నిన్న రామకృష్ణారావు (సంతకం)
భార్య నిర్మల (సంతకం)
స్థలం: గుంటూరు - తేదీ 6.4.1974.

ఎమ్ ఎన్. శేషాద్రి శాస్త్రి
(వివాహ అధికారి)
జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, గుంటూరు.

టెండరు నోటీసు

రె. క. నెం. 638/74-ఎ5. ది. 5-4-74

పశ్చిమగోదావరిజిల్లా, తణుకు తాలూకా తణుకు గ్రామ పంచాయతీ తూచిన మహజరులోని అంశములకు సిద్ధం పెండర్లు, పనుల గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసరు వారిచేగాని లేక వారి అధికారము పొందిన మరియొకరిచేగాని, గ్రామ పంచాయతీ కార్యాలయమునకు ది. 19-4-74 తేదీ శుక్రవారం సాయంత్రం 4.00 గంటల వరకు స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రం గం 4 30 నిముషములకు పోతదు కాబడిన పెండరుదార్ల సమక్షమున తెరువబడును దీనిపట్టు కట్టని పెండర్లు స్వీకరింపబడవు. మిగిలిన వివరములు ఆఫీసు పని చేయు వేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

క్ర. నెం.	వివరము	దరావతు రొక్కము
1	1974 75 సంవత్సరపు పల్లెపు హెల్తు సామానులు వస్త్రాలు చేయుట.	రూ 100/-
2.	పంచాయతీ కార్యాలయమునకు కావలసిన వట్టిపేళ్ళు బావులు వస్త్రాలు చేయుట	రూ 20/-

(సం.) కె. లక్ష్మీపతిరావు,
స్పెషల్ ఆఫీసరు,
గ్రామ పంచాయతీ, తణుకు

టెండరు నోటీసు
గుంటూరు మున్సిపాలిటీ

ఇ. టి నెం 38/73-74 తేదీ 30-3-74

ఈ క్రింది పనులకు సీలువేసిన పెండర్లు నిర్ణీత ఫారములో మున్సిపల్ కమిషనర్ & స్పెషల్ ఆఫీసర్ చేత వారి కార్యాలయంలో 16 4 74 సాయంత్రం గం 3 15 వరకు స్వీకరింపబడును నిర్ణీత ఫారములకొరకు ఒక్కొక్క పనికి ఎదురుగా చూపబడిన పెండర్ డాక్యుమెంట్ల ఖరీదు 14-4-74 న మధ్యాహ్నం 12 గంటలవరకు చెల్లించి మున్సిపల్ ఇంజనీర్ వారి కార్యాలయంనుండి 14 4.74 వాయంత్రం 4 గంటవరకు పొందవచ్చును

ఒక్కొక్క పనికి ఎదురుగా చూపబడిన ఎర్నెస్టుమనీ డిపాజిట్‌ను మున్సిపల్ ట్రెజరీలో 15 4-74 సాయంత్రం 3 గంటల లోపల చెల్లించాలి లేదా కమిషనర్ & స్పెషల్ ఆఫీసర్ గుంటూరు మున్సిపాలిటీ, గుంటూరు వారిపేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాయొక్క క్రాస్ చేసిన డిమాండ్ డ్రాఫ్టును 15-4-74 సాయంత్రం 3 గంటల లోపల తీసుకుని వారి పెండరుకు జతపరచి పంపాలి

అవిలాషగల పెండరుదారులు జనరల్ పెండర్ నోటీసును లోకల్ డిస్ట్రిబ్యూటర్ల వద్ద చూడవచ్చును ఎట్టి కారణము తెలుపకే అన్ని పెండర్లు నిరాకరించు అధికారము కౌన్సిల్‌కు కలదు.

పనుల నెంబరు	పని పేరు	ఎర్నెస్టు మనీ డిపాజిట్	పెండరు షెడ్యూలు ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలము
1.	యస్ జె ముడివద్ద ఫిల్టర్ బెడ్స్‌కు 18/32 గేజి హార్డ్ క్రిష్టర్స్ సాండ్ వరవరాచేసి డెలివరీ ఇచ్చుట రు 10 000	రూ. 250/-	రూ. పై 16.30	ఒకనెల

(సం.) యం ఎ. జబ్బార్,
కమిషనర్ & స్పెషల్ ఆఫీసర్,
గుంటూరు మున్సిపాలిటీ, గుంటూరు

ANDHRA UNIVERSITY
NOTIFICATION

The undermentioned Examinations will commence on the dates noted against each Candidates who have applied for those examinations have to proceed to the centres selected by them five days before the commencement of the respective examinations and obtain their hall tickets and time-table copies in person from the Chief Superintendent of the Centre concerned producing proper identification certificates. Requisitions for the Supply of time-table copies will not be entertained in the office of the Registrar However candidates residing outside Andhra pradesh may obtain copies of time tables direct from the University office 15 days before the date of commencement of the concerned examination by sending a self addressed and stamped envelope.

	Examination	Date of commencement
1	Matriculation (NR & OR)	- 6th May, 1974
2	Pre-University	- 6th May, 1974
3	B A; B Sc; and B Com; (New Scheme At the end of Third year	20th May, 1974
4.	B A; B Sc; and B. Com; (New Scheme) At the end of I & II Years	29th May, 1974
5.	B A, B Sc; and B Com; (M R. Third year)	20th May, 1974
	B A; B Sc; B. Com; (MR.) II Year	29th May, 1974
6	Oriental Titles including Diploma in Music	20th May, 1974

Practical Examinations for final Year B Sc; New Scheme candidates will commence from about 20th April, 1974

University Office, Waltair. } Ch SRIRAMAMURTY, Controller of Examinations.

Books from U.S.S.R. Latest Arrivals

Literature :

1	The Young Guard (Book One)	-Alexander Fadeyev	327	8-00
	The Young Guard (Book Two)	-Alexander Fadeyev	414	
2	The Strong in Spirit	-Vadim Kozhevnikov	273	4-00
3.	Fro and Other Stories	-Andrei Platonov	357	3-00
4.	Letters Reminiscences Articles	-Lenin and Gorky	429	5-70
5	Childhood	-Maxim Gorky	232	2-50
6	Apprenticeship My Universities	-Maxim Gorky	485	6-50

Books for Russian Language Students :

7	Particles in Colloquial Russian	-A N Vasilyev	255	2-30
8	Essential Russian – English Dictionary	-B Anpilogova & Others	235	2-80
9	An Autuman Tale		174	1-50

Albums and Tourist Guides :

10	Kharkov	35	2-50
11	Alma Ata	45	2-50
12	Moscow Guide Book for Tourists	411	3-75

Available with All leading Book-Sellers *For further particulars please contact :*

VISALAANDHRA PUBLISHING HOUSE, Eluru Road, VIJAYAWADA-2.
VISALAANDHRA BOOK HOUSE, Sultan Bazar, HYDERABAD.

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: పి. రామకోటారి, ముద్రణ: స్వతంత్ర అర్ట్ ప్రింటర్స్, విజయవాడ